## వన్నెచింతలపూడి హైస్కూల్ కాంప్లెక్స్ వేరేచోటకు

# తరలింపుపై స్పందన




**అమలాపురం. సెప్టెంబర్30.( నవభూమి ప్రతినిధి.)** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి( సమనస) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వేరే చోటకు మార్పు చేయటం పై సోమవారం అమలాపురం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో . స్కూల్ విద్యా కమిటీ సభ్యులు . మరియు . పరమట బీమా మహేష్ లు సోమవారం స్పందన లో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. పూర్వం నుంచి అన్ని సదుపాయాలు ఉన్న ఈ స్కూలుని కాదని ప్రస్తుతం ఉన్న స్కూలు కాంప్లెక్స్ వేరేచోటకు మార్పు చేయటం దారుణమని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ వారు రాష్ట్రంలో అన్ని స్కూల్స్ కాంప్లెక్స్ లను సదుపాయాలను బట్టి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తే అవి తుంగలోకి తొక్కి అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి. సమనస జిల్లా పరిషత్ ఈ పాఠశాలలో 28 8 మంది విద్యార్థులు 14 మంది ఉపాధ్యాయులు 18 తరగతి గదులు విశాలమైన ఆట స్థలం ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడి ఉన్న కొన్నేళ్ల నుంచి ప్రతి నెల ఈ స్కూల్లో ప్రతి నెలకు రెండు రోజులు స్కూల్ అభివృద్ధిపై సమావేశం జరుగుతున్న వాటికి సంబంధించిన అన్ని సదుపాయాలు ఉన్న కానీ అమలాపురం విద్యాశాఖ అధికారులు నిబంధనలను పాటించకుండా వన్నె చింతలపూడి స్కూల్ కాంప్లెక్స్ తరలిస్తున్నారని. కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్ తెలిపారు ఇప్పటికైనా అధికారులు పునరాలోచన చేసి అన్ని సదుపాయాలు ఉన్న చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లల భవిష్యత్తు ఆలోచించి వేరే చోటకు తరలించకుండా యధా స్థితిగా ఉంచాలని దీనిపై జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా గ్రామాల నుంచి వచ్చే విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తు ఆలోచించి ఆ గ్రామాల ప్రజల అభిప్రాయాలు సేకరించి తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు మరియు విద్యా కమిటీ సభ్యులు . కోరుచున్నారు

# విత్తనాల పంపిణీ







# నవభూమి

## జిల్లా అనుబంధం

01 అక్టోబర్,2024 మంగళవారం | పేజీలు:5

www.epaper.navabhoomi.in




## బస్సును అడ్డుకున్న

# ఏఐఎస్ఎఫ్ నాయకులు




**కోసిగి సెప్టెంబర్30 (నవభూమి )** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోసిగి బస్టాండ్ లో మాలపల్లి,పల్లెపాడు,చింతకుంట, దుద్ది,కొలమేనపేట, ముగ్గులదొడ్డి,కరిణి,విద్యార్థులతో బస్సును అడ్డుకున్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. ఈరేష్ మండల కార్యదర్శి అంజి లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు డిపో నుండి అలాగే ఆదోని డిపో నుండి విద్యార్థులకు ఉదయం,సాయంత్రం,విద్యార్థి బస్సు ఉండేది కానీ కొన్ని నెలలుగా క్రితం ఎమ్మిగనూరు డిపో బస్సు, జాలవడి, కమ్మలదిన్నె, మాలపల్లి,పల్లెపాడు,చింతకుంట రోడ్డు కంకరతేలి పాడైపోయిందని బస్సులు రాకపోకలు నిలిపివేశారన్నారు కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టిన విద్యార్థులకు బస్సు రాకపోవడంతో మాలపల్లి,పల్లెపాడు,చింతకుంట గ్రామాల నుంచి అలాగే ఆదోని డిపో నుండి పెద్ద తుంబలం, గవి గట్టు బాపులదొడ్డి, పీకలబెట్ట, వందల సంఖ్యలో జడ్పీహెచ్ బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వస్తున్నారు బస్సు లేక ప్రమాదమని తెలిసినా ఆటోలో ప్రమాదవశాత్తుగా నిలబడి మరి ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . విద్యార్థులకు జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని మండిపడ్డారు ఆ గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు బస్సులు లేకపోవడంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపించకుండా విద్యార్థులు వలసలు తీసుకెళ్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా విద్యార్థులకు యధావిధిగా విద్యార్థి బస్సులను ఉదయం, సాయంత్రం, బస్సులను కొనసాగించాలని వారి డిమాండ్ చేశారు వెంటనే ఎమ్మిగనూరు డిపో మేనేజర్ అలాగే ఆదోని డిపో మేనేజర్ లు స్పందించి విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున డిపో కార్యాలయాల ముందు ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విజయ్, దివాకర్, మహాలక్ష్మి, శివ, బడే సాబ్, గణేష్ వీరేంద్ర నరేంద్ర ప్రభాకర్ ఆనంద్ నరసింహులు గ్రామాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల స్వభావం మారితేనే సమసమాజం



## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబుని కలిసిన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మరువాడ






**మాడుగుల సెప్టెంబర్ 30 నవభూమి** రాష్ట్రం లో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలను బత్తుల తాతయ్య బాబు కి అప్పగించారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజక వర్గం లోని టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి మరువాడ ఈశ్వర రావు ఆధ్వర్యం లో కొందరు నాయకులు తాతయ్య బాబు నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపీకైనందు కు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు బూసి వరహాల కోటి , రేఖా వెంకట రమణ బాబు , గుమ్మల అమ్మతల్లి నాయుడు , జనసేన నాయకుడు కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### అన్నదాతలు ఆవేదన

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్30 (నవభూమి):** మా వ్యవసాయ భూమిని ఆక్రమించుకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి చెందిన రైతులు గోవిందు రెండు ఎకరాలు, నరసమ్మ ఒక ఎకరా, మహేష్ 2.81 సెంట్లు, పార్వతి 0.50 సెంట్లు,కృష్ణవేణి 0.50 సెంట్లు లకు చెందిన 195 సర్వేనెంబర్ కు చెందిన రెండు ఎకరాలు పొలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పొలం మాది అని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ని కలవడం జరిగిందని అన్నారు. కర్నూల్ జిల్లా ఎస్పీ స్పందించి,ఎమ్మిగనూరు రూరల్ సీఐ ని కలవండి మీకు న్యాయం చేస్తామని అని అన్నారు. అలాగే మా పొలం తాతల కాలం నాటి 1957 సంవత్సరంలో ఆర్ ఓ ఆర్,అగ్రిమెంటు పత్రాలు ఉన్నా కూడా దౌర్జన్యంగా కంది చేనును దున్ని ఆక్రమించుకున్నారనీ అన్నారు. మా పొలమును ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మహిళా రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.



### రైతులకు ఉచితంగా పొద్దుతిరుగుడు

# విత్తనాలు పంపిణీ

- రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- కెవికె కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 30 (నవభూమి):** బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్ కులాల రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు నీళ్ల డ్రమ్ము, గడపార,కొడవలి, తారపాల్, ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. షెడ్యూల్ కులాల రైతులకు ఆర్థిక అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని కెవికె కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి తెలిపారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి నందు షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి శాస్త్రవేత్తలు డా. రాధ కుమారి, డా.వెంకట రమణమ్మ , డా.రవి ప్రకాష్ రెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు డా. చందన, డా. మౌనిక, డా. నిరంజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ,ఎమ్మిగనూరు ప్రాంతంలో ప్రొద్దుతిరుగుడు వేసే రైతులు తక్కువ ఉన్నారు అని రైతులకు పొద్దు తిరుగుడు విత్తనాలు ఉచితంగా ఇస్తున్నామని, ఎమ్మిగనూరు నియోజకవర్గం రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షెడ్యూలు కులాలకు నీళ్లు డ్రమ్ము, తారపాల్, గడ్డపార, కొడవలి ఉచితంగా రైతులకు ఇచ్చారు. శాస్త్రవేత్త డా. రాధ కుమారి మాట్లాడుతూ ఈ ఎమ్మిగనూరు ప్రాంతం పరిధిలో ప్రొద్దు తిరుగుడు , విస్తీర్ణత తక్కువ ఉంది అని , అందరూ ప్రొద్దు తిరుగుడు పువ్వు విత్తనాలు వేసుకొని అధిక లాభాలు పొందాలి అని కోరారు, ఈ నూనె లో కొలెస్ట్రాల్ అనేది తకువ ఉంటుంది అని తెలిపారు, డా. వెంకట రమణమ్మ గ ప్రొద్దు తిరుగుడు లో సస్య రక్షణ గురించి తెలిపారు ముఖ్యంగా పూత దశలో బోరాక్స్ పిచికారి చేయాలి అని సూచించారు, డా. రవి ప్రకాష్ మాట్లాడుతు నంద్యాలలో అందుబాటులో ఉండే కంది రకాలు, కొర్ర రకాలు, సజ్జలు అందుబాటులో





ఉనాయి అని రైతులకి తెలియచేసారు. డా. మౌనిక మాట్లాడుతూ మిరపలో సస్య రక్షణ గురించి తెలిపారు, డా. నిరంజన్ మాట్లాడుతూ పాడి పశువులు మరియు గొర్రెలలో అధిక వర్ష పాత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పశు గ్రాసాల గురించి వివరించడం జరిగింది అలాగే రైతులకు మట్టి నమూనా ఎలా సేకరించాలి, ఎంత లోతులో తీసుకోవాలి, ఎ సమయంలో మట్టి పరీక్ష చేయించాలి అని తేజ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పాల్గొన్నారు.

### షాది ఖానా (షాది మహల్ )ఏర్పాటు

# చేయాలని వినతి: ఎస్డిపిఐ

**పెద్దపంజాణి నవ భూమి సెప్టెంబర్ 30** పెద్దపంజాణి పంచాయతీ సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్ డి పి ఐ పార్టీ పంచాయతీ అధ్యక్షులు మహబూబ్ బాషా మరియు కార్యదర్శి సాదీక్ మరియు పంచాయతీ నాయకులు పలమనేరు శాసన సభ్యులు మాజీ మంత్రి శ్రీ ఎన్ అమర్నాథ్ రెడ్డి కలిసి దుషాలతో సత్కరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీ అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ పెద్దపంజాణి మడలం,పెద్దపంజాణి పంచాయతీలో తాసిల్దారు కార్యాలయం దగ్గరలో రాహదారి పక్కలో షాదీఖానా(ఫంక్షన్ హాల్)మంజూరు చేయడం జరిగింది. కానీ గతం లో వున్నా ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదు. కావున మీరు షాదీఖానా పనులు పునరుర్ధరించాలనీ కోరుతున్నాము. అలాగే పెద్దపంజాణి పంచాయతీ భద్రాచలం గ్రామంలో వాటర్ ట్యాంక్ పునరహస్థితికి చెరుకుంధీ. మీరు కొత్తగా వాటర్ ట్యాంక్ ని మంజూరు చేయవలసిందిగా కోరారు అలాగే గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలో సీసీరోడ్డు మరియు నీళ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరియు బోర్ పాయింట్ వేసి అలాగే పెట్టేశారు. ఆ బోర్ నీ ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలని కోరుతున్నాము. పంచాయతీలో ఉన్న ప్రతి గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున మీరు గ్రహించి సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ పంచాయతీ నాయకులు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## నూతన తహసీల్దార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మాడుగుల జనసైనికులు



**మాడుగుల అక్టోబర్ 1 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో నూతనంగా మండల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రమాదేవి నీ పట్టణ జనసైనికులు విశాఖ జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ ఆధ్వర్యం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని ఇవ్వడం జరిగింది. ఈ క్రమం లోనే మాడుగుల మండలం లోని రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కోళ్ళ చిన్నా , బెజవాడ రాజేష్ , దర్మిశెట్టి అప్పి , కోర్ని శంకర్ ,బలిరెడ్డి సత్యనారాయణ , బాదం ప్రసాద్ , కుక్కర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి మండలంలో 7 అంగన్వాడీ కేంద్రాలు సక్షం అంగన్వాడీ కేంద్రాలుగా ఎంపిక



**కోసిగి. సెప్టెంబర్30 (నవభూమి )** కోసిగి మండలంలో 7 అంగన్వాడీ కేంద్రాలను సక్షం అంగన్వాడీ కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. కోసిగిలో మూడు సెంటర్లు అనగా 5, 8, 13 వ సెంటర్లుకాగా, మండల పరిధిలో మరో నాలుగు సెంటర్లు అనగా ఐరన్ గల్లు, పెద్ద బొంపల్లి, దేవరబెట్ట, కోల్మ న్ పేట గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. సోమవారం నాడు ఎంపికైన సక్షం అంగన్వాడీ కేంద్రాలను ఆయా గ్రామాలలో ప్రారంభించినట్లు వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సక్షం అంగన్వాడీ కేంద్రాలను ఆరు సంవత్సరాల వయస్సు బాలురు కిశోరీ బాలికలు, గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సక్షం అంగన్వాడీ కేంద్రాలు సమగ్ర పోషణ పరిరక్షణ కేంద్రాలుగా ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## దూదేకులు అన్ని రంగాల్లో రాణించాలి

### దూదేకుల సంఘం నాయకులతో ట్రైనీ కలెక్టర్

**కౌతాళం, సెప్టెంబర్30(నవభూమి న్యూస్):** దూదేకులు విద్య, వైద్య, రాజకీయ రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రైనీ కలెక్టర్ సమీర్ రాజా అన్నారు. ఆదోని దూదె 'కుల సంఘం గౌరవ సలహా దారుపి సాయిబాబా నివాసంలో దూదేకుల కులానికి చెందిన ముఖ్య నాయకులతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ప్రతి ఒక్కరు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడం జరుగుతుందని తెలిపారు. దూదేకులంతా ఐకమత్యంతో ఉంటూ అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం దూదేకుల సంఘం నాయకులు సమీర్ రాజాను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు నియోజక వర్గం దూదేకుల నాయకులు పాల్గొన్నారు.



## పాలకుల స్వభావం మారితేనే

# సమసమాజం




**అనంతపురం –నవభూమి:** అధికార మార్పిడి జరిగినంత మాత్రాన సమసమాజ స్థాపన సాధ్యం కాదని, పాలకవర్గ స్వభావంలోనే మార్పు రావాలని కేరళ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ఆచార్య వీకే రామచంద్రన పేర్కొన్నారు. లెనిన శతవర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యం–విప్లవం' అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు రామచంద్రన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి పెట్టుబడిదారీ వ్యవస్థలో పేద, ధనికుల మధ్య అంతరాలు అనివార్యమని కారల్ మార్క్స్, లెనిన ఆనాడే తమ రచనల ద్వారా తెలియజేసారని గుర్తుచేశారు. పాలకవర్గాలన్నీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకే పనిచేస్తాయని పేర్కొన్నారు. అందుకే ఈ సమాజంలో ఆర్థిక అసమానతలు అధికమని వివరించారు. స్వాతంత్ర్యానికి పూర్వం సమసమాజ భావనలే అధికంగా ఉండేవన్నారు. క్రమంగా బడా పెట్టుబడి, భూస్వామ్య లక్షణాలు పెరిగాయన్నారు. 1991లో సరళీకరణ ఆర్థిక విధానాలు అమలు చేయడం ప్రారంభించాక మరింత వేగవంతమయ్యాయన్నారు. దీనికి మతతత్వం కూడా తోడైందని తెలిపారు. అప్పటి నుంచి ఆర్థిక అంతరాలు మరింతగా పెరుగుతూ పోతున్నాయన్నారు. ప్రతి నలుగురు చిన్నారుల్లో ముగ్గురికి సరైన పౌష్టికాహారం లభించడం లేదని తెలిపారు. కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ అంతరాలు పోవాలంటే పాలకవర్గాల స్వభావం మారాలన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో లెనిన ఆలోచనలను మరోమారు పునరుచ్చరణ చేసుకోవాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావి త్రి, డాక్టర్ భానుకిరణ్, ఎస్ఎం బాషా, గోవిందరాజులు, సత్యబోస్, నాగేంద్రకుమార్, రాజమోహన, రమణయ్య, సతీష్, రంగనాయకులు, సత్యనారాయణరెడ్డి, రామాంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణ, రామిరెడ్డి, పరమేష్, జయచంద్ర, శ్రీదేవి, రమకృష్ణారెడ్డి, మనోహర్, ఇర్ఫాన, శ్యామల పాల్గొన్నారు. వయనాడ్ బాధితులకు రూ. 17వేలు ఆర్థికసాయం: కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విద్యార్థుల నుంచి సేకరించిన రూ. 17వేల చెక్కును కేరళ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పేరిట కేరళ రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వీకే రామచంద్రనకు సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు లెనినబాబు అందజేశారు. దీనికి వీకే రామచంద్రన స్పందిస్తూ తాను కేరళ ముఖ్యమంత్రిని నేరుగా కలిసి ఈ చెక్కును అందజేస్తానని తెలిపారు.

## లడ్డూ కలుషితం

# ఘోర అపచారం

**ఏలూరు –నవభూమి:** హిందు దేవతలను ఎవరైనా సరే కించపరిచినా, హిందు మనోభావాలను దెబ్బతీసినా ఎవర్ని వదిలిపెట్టే ప్రసక్తేలేదని విశ్వహిందు పరిషత్ బీజేపీ, జనసేన నాయకులు హెచ్చరించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో అపవిత్ర పదార్థాలు కలపడటం పై ఆదివారం మధ్యాహ్నం స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్లో వీహెచ్‌పీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో రాస్తారోకో, ఆందోళన నిర్వహిం చారు. దాదాపు అరగంటసేపు ట్రాఫిక్ స్తంభించింది. మానవహారంగా ఏర్పడి, మాజీ సీఎం జగన్‌కు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. హిందు ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ కల్తీచేసి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిని, అందుకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రసాదంలో జరిగిన తప్పునకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రాయశ్చిత పడాల్సిందిపోయి హిందు మనోభావాలను కించపరిచేలా మాట్లాడటం దారుణమన్నారు. బీజేపీ కిసాన్‌మోర్చా వినూత్న నిరసన బీజేపీ కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకటరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక రామచంద్రరావుపేటలో ఉన్న శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయం వద్ద గోవుఘోష విను గోవింద అంటూ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. గోమాతకు విశేష పూజలు నిర్వహి ంచి గోవింద నువ్వేకాపాడు అంటూ ఆరాధించారు. ఈ సందర్భంగా కీర్తిరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయటం బాధాకరమన్నారు. ఆలయాలను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కేవీఎన్ సుబ్రహ్మణ్యం, కీర్తిరామ్‌ప్రసాద్, ఎన్.దాన భాస్కర్, జి.రాంబాబు, సీహెచ్.గణపతి, ఎం.కృష్ణదేవరాయులు, ఆర్.రామ చంద్రరావు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.దుర్గాప్రసాద్, ఎన్.శ్రీనివాస్, ఎం.రామకృష్ణ, జనసేన నాయకులు కాశీనరేష్ తదితరులు పాల్గొన్నారు. పవన్‌కల్యాణ్ దీక్షకు మద్ధతుగా శ్రీవారి కల్యాణం తిరుమల లడ్డూ ప్రసాదంలో జరిగిన తప్పునకు ప్రాయశ్చితంగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్ధతుగా ఆదివారం జనసేన నాయకులు నారా శేషు ఆధ్వర్యంలో స్థానిక ధర్మభేరి ప్రాంగణంలో ఉదయం శ్రీనివాసమూల మంత్ర సహిత సుదర్శన మహా శాంతి హెూమం, రాత్రి శ్రీవారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా స్వామివారి కల్యాణాన్ని కన్నుల పడువగా నిర్వహించారు. జనసేన నాయకులు ఇళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# విధులకు డుమ్మా కొడుతున్న ఈఓ

## వెంటనే ఈఓను మార్చాలని భక్తుల డిమాండ్




**కొత్తపేట, నవభూమి:**కొత్తపేట మండలం పలివెల ఉమా కొప్పులింగేశ్వర స్వామి దేవస్థానం ఈఓ కనబడటం లేదని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చిలో సోమాల శివ అనే ఈఓ బదిలీపై ఉమా కొప్పులింగేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చారు. గడిచిన 6 నెలల్లో నాలుగైదు సార్లు మాత్రమే ఆ ఈవో ఆలయంలో కనిపించారని భక్తులు చెబుతున్నారు.సోమవారం మాసశివరాత్రి అయినప్పటికీ ఈఓ ఆలయానికి రాలేదని భక్తులు మండిపడుతున్నారు. ఈఓ సక్రమంగా విధులకు రాకపోవడంతో క్రింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు తెలిపారు. ఆలయంలో పరిశుభ్రతతో పాటు పలు సౌకర్యాలు సక్రమంగా లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు స్వామి వారికి అందించే సేవలు కూడా తూతూ మంత్రంగానే జరుగుతున్నాయని భక్తులు కలత చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన ఈ దేవాలయానికి ఈ దుస్థితి ఏమిటని భక్తులు, స్థానికులు బాధపడుతున్నారు.విధులకు డుమ్మా కొడుతున్న ఈ ఈఓ పై చర్యలు తీసుకుని, ఆయన స్థానంలో కొత్త ఈఓ ను నియమించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఎల్లార్తి ఉరుసు ఉత్సవాలు

**హొళగుంద.సెప్టెంబర్ 30 (నవభూమి)** జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన షేక్షావలి, షాషావలి సాహెబ్ లా ఉరుసు సందర్భంగా గదోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు. మాజీ దర్గా నిర్వాహకుడు అబ్దుల్ రావుఫ్ ఇంటి నుండి రాయచూరుకు చెందిన దర్గా పీఠాధిపతి నూర్ బాబా గంధాన్ని తలపై పెట్టుకొని, డప్పుల వాయిద్య ల మధ్య గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి దర్గా తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేసి సమాధులకు గంధం లేపడం అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం ఉరుసు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి ఉరుసు ఉత్సవాల సందర్భంగా దర్గాకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉరుసు సందర్భంగా ఫకీర్లు విన్యాసాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉరుసు ఉత్సవాలు అనంతరం మంగళవారం జియారత్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హొళగుంద ఎస్ ఐ బాలా నరసింహులు బందోబస్తు ఏర్పాటు చేశారు.







# ప్రకాశం జిల్లా టైక్వాండో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న

## ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు రియాజ్








**ఒంగోలు, సెప్టెంబర్ 30 ( నవభూమి )** ఒంగోలులోని ఇస్లాంపేట కమిటీ హాలు నందు సోమవారం ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో టైక్వాండో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్న వయసు నుంచే కరాటే ను తప్పనిసరిగా నేర్చుకోవాలని అన్నారు. తనను తాను ఆత్మ రక్షణ కోసం లో భాగంగా కరాటేను నేర్చుకోవడంతోపాటు దేశానికి పతకాలు సాధించడంలో ముందు ఉండాలని రియాజ్ సూచించారు. ఆటలో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఓటమి విజయానికి తొలిమెట్టు అని రియాజ్ పేర్కొన్నారు.

# కూటమిలో విభేదాల్లేవ్

**ధర్మవరం-నవభూమి:** ధర్మవరం కూటమిలో ఎలాంటి విభేదాలులేవని, మూడు పార్టీల లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి అని టీడీపీ నియోజకవర్గ ఇనచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి, బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, కమిషనర్ నియామకంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయన్నారు. గతంలో ఆయన కమిషనర్‌గా పనిచేసిన సమయంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించి టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టారని, ఇదే అంశాన్ని మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ విషయాలు ఏవీ తనకు తెలియవని సత్యకుమార్‌కు చెప్పినట్టు వివరించారు. అన్ని అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారన్నారు. ఎన్నికల ముందు తాము ఎలా కలిసి ఉన్నామో ఇప్పుడు అలాగే కలిసి ఉన్నామని స్పష్టం చేశారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. మొదట ఆరునెలలు చిన్నచిన్న సంఘటనలు ఉంటాయని, అధికారులు, నాయకులంతా సమన్వయం చేసుకోవడానికి సమయం పడుతుందన్నారు. గతంలో జరిగిన భూకబ్జాలు, అక్రమాలు గురించి సత్యకుమార్‌కు చెప్పామని, వాటిన్నింటిపై చర్యలు ఉంటాయన్నారు. చిలకం మధుసూదనరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ నియామకం ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందికాదని, దీనిని అడ్డుపెట్టుకుని తమ మధ్య విభేదాలు ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారన్నారు. కమిషనర్ గతంలో తమ వాళ్లను ఇబ్బంది పెట్టారని, కార్యకర్తలు, నాయకులకు ఆయన రావడం ఇష్టం లేదన్నారు.

# దీక్షకు దిగిన టీడీపీ ఎమ్మెల్యే



**తిరువూరు-నవభూమి:** తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు మరోసారి చర్చనీయాంశమయ్యారు. తనపై కొందరు చేసిన ఆరోపణలపై టీడీపీ అధిష్ఠానం సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఇవాళ (సోమవారం) ఆయన దీక్షకు దిగారు. తిరువూరులో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం తన క్యాంప్ కార్యాలయం ముందు ఆయన దీక్ష మొదలుపెట్టారు. విచారణ జరిపి ఎవరు తప్పు చేసి ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. తన మద్దతుదారులతో కలిసి ఆయన దీక్షకు దిగారు.కాగా ఇటీవల చిట్యాల సర్పంచ్‌పై ఎమ్మెల్యే వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన పనితీరును ఇటీవల అధిష్ఠానం ఆరాతీసినట్టు తెలుస్తోంది. ఈ మధ్యే స్థానిక నాయకులకు టీడీపీ కాల్ సెంటర్ నుంచి ఐవీఆర్ఎస్ ఫోన్‌కాల్స్ వెళ్లాయి. 'మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అందరినీ కలుపుకొని పోతున్నారా.. చిట్యాల సర్పంచ్‌పై ఎమ్మెల్యే వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా లేదా' వంటి ప్రశ్నలు అడిగారు.కొలికపూడిపై మొదటి నుంచీ విమర్శలే కొద్దిరోజులుగా ఎమ్మెల్యే వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలపై దురుసుగా వ్యవహరిస్తుండటం, సామాజిక మాధ్యమాల్లో పత్రికలపై విమర్శలు చేయడం వంటి అంశాలు అధిష్ఠానం దృష్టికి చేరాయి. అందుకే స్థానిక నాయకుల అభిప్రాయాలను పార్టీ తెలుసుకునే ప్రయత్నం చేసింది. నియోజకవర్గ పరిధిలోని తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట, గంపలగూడెం మండలాలకు చెందిన ముఖ్య నాయకులకు ఈ ఫోన్లు వెళ్లాయి. నాయకులను నాలుగు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పనితీరు, ఆయన వ్యవహారశైలి, చిట్యాల సర్పంచ్‌పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల్ని సమర్థిస్తారా, ఖండిస్తారా, ఇసుక, మట్టి తోలకాల విషయంలో ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై నాయకుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. కాగా, ఎమ్మెల్యే పనితీరు, వ్యవహారశైలి కారణంగా పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని మనస్థాపం చెందుతున్న కొందరు నాయకులు ఇక్కడ జరిగే విషయాలను అధిష్ఠానానికి తీసుకెళ్లాలన్న ఆలోచనలో ఉన్నారు. స్థానికంగా జరుగుతున్న అంశాలను టీడీపీ కాల్ సెంటర్‌తో పంచుకున్నారు.

# విస్తృత వ్యాఖ్యానమే విమర్శ

**అనంతపురం -నవభూమి:** బాధాసర్పద్రష్టులైన ప్రజల జీవిత మూలాలను సూత్రప్రాయంగా వ్యక్తీకరించిన కవుల కవిత్వాన్ని విస్తృతమైన వ్యాఖ్యానంతో పాఠకునికి చేరవేయడమే కవిత్వ విమర్శ అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవనలో సీనియర్ కవి తూముచెర్ల రాజారామ్ రచించిన 'మట్టి పూలు' పుస్తక ఆవిష్కరణ సభను స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరశాస్త్రి అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, బండి నారాయణస్వామి ముఖ్యఅతిథులుగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాయలసీమలో నివసిస్తున్న కవులందరూ రాయలసీమ కవులు కాదని, రాయలసీమ గురించి కవిత్వం రాసిన కవులే రాయలసీమ కవులని అభిప్రాయపడ్డారు. కవుల కవితాంతరంగాన్ని మట్టిపూలుగా సృజించిన విమర్శకవి రాజారామ్ అభినందనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కవి రాధేయ, డాక్టర్ నాగేశ్వరాచారి, అంకె శ్రీనివాస్, తరిమెల అమరనాథరెడ్డి, టీవీ రెడ్డి, అశ్వత్థరెడ్డి, డాక్టర్ ప్రగతి, సుప్రియ, కృష్ణమూర్తి, సురేష్, పూజారి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



# మాడుగులలో 47 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు



**మాడుగుల అక్టోబర్ 1 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో 47 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఈజెన్సీ ప్రాంతం నుంచి ఇద్దరు వ్యక్తులు గంజాయి తో వస్తున్నట్లు సమాచారం అందింది.ఈ క్రమం లోనే మాడుగుల లోని తాటిపర్తి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండ గా కారులో ఉత్తర ప్రదేశ్ కి చెందిన సూరజ్ కుమార్ , అంకిత్ ఖోఖర్ లు ఈ 47 కిలోల గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు.దీనిపై గంజాయి స్వాధీనం చేసుకొని , ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్ఐ నారాయణ రావు తెలిపారు.

# విద్యార్థులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి - ఎంఇఓ గోవిందయ్య

## వరల్డ్ స్పేస్ వీక్ క్విజ్ కు పాల్గొన్న విద్యార్థులు

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

**కావలి నెల్లూరు జిల్లా నవభూమి:** ప్రభుత్వ పాటశాలలో చదువుతున్న విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు కష్టపడాలని ఎంఇఓ గోవిందయ్య తెలిపారు. వరల్డ్ స్పేస్ వీక్ సందర్భంగా ఎంఆర్సీ లో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు.జరిగిన క్విజ్ పోటీలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో కావలి పట్టణానికి చెందిన పాతూరు మున్సిపల్ పాఠశాల పదవతరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ కే మసీరా కు మొదటి స్థానం సాధించింది. జెడ్పీ బాలికల పాఠశాల నుండి హారికా, ఏపిటిడబ్ల్యూఆర్ బాలుర పాఠశాలలో నుండి వెంకట కిషోర్ రెండో స్థానం సంపాదించారు. పాతూరు, 8 వ వార్డులలో ఉన్న మున్సిపల్ పాఠశాలు, ఒట్టూరు లోని మోడల్ స్కూల్ విద్యార్థి నీతు, జాన్ మోజెస్,రిషికేష్ లు మూడవ స్థానం సంపాదించారు.ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.



# విజయవాడ వరద బాధితులకు విరాళాలు సేకరణ

## విరాళాలను సిఎంకు అందిస్తాం... జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చెన్న బసప్ప



**కౌతాళం, సెప్టెంబర్30 (నవభూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు చెన్న బసప్ప ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు టిడిపి శ్రేణులు విరాళాలు సేకరించారు. కౌతాళం గ్రామ ప్రజలు మానవతా దృక్పథంతో విరాళాల ద్వారా రూ.65,000 వేలను, కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చెన్న బసప్ప రూ.35,000 వేలు, మొత్తం 1,00000 లక్ష రూపాయలు స్వచ్ఛందంగా విరాళాలు అందించారు. పత్తికొండ పర్యటనలో నారా చంద్రబాబు నాయుడుకి రూ. 1,00,000 చెక్కును పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చెన్న బసప్ప అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలగుప్తం ఇన్స్పెక్టర్ రాజేష్‌ను కలిసిన టిడిపి నేతలు

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం సబ్ ఇన్స్పెక్టర్ చలమల రాజేష్ ను సోమవారం టిడిపి నేతలు మర్యాదపూర్వంగా కలిసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, నాగిరెడ్డి సత్తిబాబు, కరటం నాగు, సుమంగళ సంగటి, గ్రామ సెక్రెటరీ శ్రీలం భాస్కర్ రావు, పెయ్యాలతిరుమలరావు, చప్పిడి కిరణ్, అనంతరం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సై రాజేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు, పలివెల రాంబాబు, వంగలపూడి నరసింహామూర్తి, తత్రముడి విజయ్, పలివెలపెద్దిరాజు, వంగలపూడి ప్రవీణ్, యు సంజీవ్, పాల్గొన్నారు







# ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చొరవతో రూ.10 లక్షల సీసీ రోడ్లు మంజూరు





**పెద్దపంజాణి నవాభూమి సెప్టెంబర్ 30** పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని రాజు పల్లి గ్రామపంచాయతీకి పలమనేరు స్థానిక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు శ్రీ ఎన్ అమర్నాథరెడ్డి చొరవతో 10 లక్షల రూపాయలు సిమెంటు రోడ్డు మంజూరు కావడం జరిగింది పలమనేరు శాసనసభ్యులు శ్రీ ఎన్ అమర్నాథ్ రెడ్డి సహకారంతో. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో మహాత్మా గాంధీ గ్రామీణ జాతి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధుల నుండి సిసి రోడ్లు మంజూరు చేయించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఉద్దేశంతో ఈరోజు కమ్మ నాయన పల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది... ఈ పనిని పరిశీలించిన పంచాయతీరాజ్ డివిజన్ ఇంజనీర్ మహేష్, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాప్ రెడ్డి, మంజునాథరెడ్డి, గణేష్, యమునా, కృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, మునీంద్ర, ఆది,నాగరాజ్ యాదవ్, ధనరాజ్ టీడీపీ కార్య కర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు

# సాంకేతిక, భావ వ్యక్తీకరణ నిపుణతే ఉద్యోగం:తెచ్చిపెడుతుంది

## సాఫ్ట్ వేర్ ఉద్యోగ సాధన సదస్సులో ఏఎమ్ఎస్ సీఈవో జీవన్ వర్మ

**మామిడికుదురు, సెప్టెంబర్ 30. నవభూమి.** డిగ్రీ చదువుండగానే సాంకేతిక, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను అవకలింప చేస్తే నే సాఫ్ట్ వేర్ ఉద్యోగం సాధ్యమవుతుందని ఏఎమ్ఎస్ సాఫ్ట్ వేర్ సంస్థ సీఈవో టి. జీవన్ వర్మ పేర్కొన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం జరిగిన సాఫ్ట్ వేర్ ఉద్యోగ సాధన సదస్సులో ఆయన ముఖ్య అతిథి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లు కోడింగ్, ప్రోగ్రామింగ్ ద్వారా సాఫ్ట్‌వేర్ పరిష్కారాలకు జీవం పోస్తారని... అందుకే విద్యార్థులంతా ఆ దిశగా సంసిద్ధం కావాలన్నారు. సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లకు అవసరమైన నైపుణ్యాలలో కోడింగ్, ఎన్‌క్రిప్షన్, డీబగ్గింగ్ వంటి సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్, సమస్యను పరిష్కరించడం వంటి సాఫ్ట్ స్కిల్స్ ఉంటాయన్నారు. కోడింగ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ లో జావా స్క్రిప్ట్, హెటీఎమ్ఎల్, ఎస్క్యూఎల్, పైథాన్ లాంటి భాషలపై పట్టు సాధించాలని సూచించారు. డేటా నిర్మాణం, డేటా బేస్, ఓఎస్, ఇంటిగ్రేటెడ్ డెవలపర్ ఇన్విరాన్మెంట్ లో కూడా ప్రావీణ్యం పొందితే సునాయాసంగా ఉద్యోగం పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్స్ సైన్స్ విభాగాధిపతి కోడూరి వెంకటేష్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ హెచ్ఓడీ డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్, ఏఎమ్ఎస్ సంస్థ సాంకేతిక నిపుణులు బి.శిరీష, పి.జగదీష్ వర్మ, ఆర్.సత్యసాయిరామ్. ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

